కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆరు గ్యారంటీ పథకాలు


ఎలిగేడు: కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న విజయరమణారావు


కాల్వశ్రీరాంపూర్: ప్రచారంలో పావని

కాల్వశ్రీరాంపూర్: కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తుందని కాంగ్రెస్ పెద్దపల్లి అసెంబ్లీ అభ్యర్థి విజయరమణారావు సతీమణి పావని అన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో సోమవారం ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీలు గోపగాని భాగ్యక్క, లంక సదయ్య, మాజీ ఎంపీటీసీ మొండయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు పులి ఇంద్రకరణ్‌రెడ్డి, మానికరెడ్డి, అంకూస్, రమేశ్, దేవేందర్, సతీశ్, మనీర్, రాజమల్లు, సంతోషి, శ్రీనివాస్, కనుకేశ్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

ఎలిగేడు: పెద్దపల్లి మండలం పెద్దకల్వలకు చెందిన నాయకులు ఎలిగేడు మండలం శివపల్లిలోని విజయరమణారావు స్వగృహంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ చేతి గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పేదల నేస్తం కాంగ్రెస్

సుల్తానాబాద్: పేదల నేస్తం కాంగ్రెస్ పార్టీ అని సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను పార్టీ మేనిఫెస్టోలో పెట్టిందని, ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు అంతటి అన్నయ్యగౌడ్, ప్రకాష్ రావు పాల్గొన్నారు.

అవాస్తవాలు మాట్లాడితే ఊరుకోం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మాజీ ఎంపీపీలు సత్యనారాయణరెడ్డి, వేముల రామ్మూర్తి తమ స్వార్థ రాజకీయాల కోసం అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించేందుకు యత్నిస్తే ఊరుకోబోమని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజయ్య, టీపీసీసీ కార్యదర్శి రమేశ్‌గౌడ్ అన్నారు. పెద్దపల్లిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. భవాని మహిళా మండలి ఆస్తులను సొంత ఆస్తిగా భావిస్తున్నారని, ఈ వ్యవహారంపై అధికారులు విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు రాజయ్య, మందల సత్యనారాయణరెడ్డి, విజయ్‌కుమార్ ఉన్నారు.

సీఎం కేసీఆర్ పాలనతోనే ప్రజలకు మేలు


జూలపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి


పెద్దపల్లిరూరల్: ప్రచారంలో నాయకులు

పెద్దపల్లిరూరల్: సీఎం కేసీఆర్ పాలనలోనే అన్నివర్గాల ప్రజలకు మేలు కలుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంటకు చెందిన నాయకులు విజయ్ తదితరులకు సోమవారం ఆమె కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం

జూలపల్లి: రాష్ట్రంలో అభివృద్ధి, సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యమని పెద్దపల్లి ఎంపీ బోడకుంట వెంకటేశ్ నేత అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని బీఆర్‌ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, ఎంపీపీ రమాదేవి, రాంగోపాల్‌రెడ్డి, నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేశ్ పాల్గొన్నారు.

గర్రెపల్లిలో..

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు వీరగోని సుజాత సోమవారం ప్రచారం చేశారు. సింగిల్‌విండో మాజీ చైర్మన్ రమేశ్‌గౌడ్ ఉన్నారు.

పెద్దపల్లిలో దాసరి గెలుపు ఖాయం

ఓదెల: పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గెలుపు ఖాయమని ఓదెల జెడ్పీటీసీ గంట రాములుయాదవ్ అన్నారు. ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లెలో ఇంటింటా ప్రచారం చేశారు.

అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటెయ్యాలి

ఎలిగేడు: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటెయ్యాలని పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సుల్తాన్‌పూర్, ఎలిగేడు, నారాయణపల్లి, నర్సాపూర్ గ్రామాల్లో సోమవారం ఇంటింటా ప్రచారం చేపట్టి రోడ్ షో నిర్వహించారు.

బీఆర్‌ఎస్‌లోకి బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు

సుల్తానాబాద్ మండలం తొగర్రాయికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మాజీ కేడీసీసీబీ డైరెక్టర్ చింతల లింగారెడ్డి, ఎలిగేడుకు చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు.

అభివృద్ధి పథకాలతో అగ్రగామిగా రాష్ట్రం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: అభివృద్ధిలో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం ఆర్జీ–1 పరిధిలోని జీడీకే–1 సీఎస్పీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. టీబీజీకేఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, గండ్ర దామోదర్‌రావు, జావిద్‌పాషా, కనకం శ్యాంసన్, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే స్థానిక కూరగాయల మార్కెట్‌లోని మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవానికి హాజరయ్యారు.

పాలకుర్తి: మండలంలోని కొత్తపల్లి, రామారావుపల్లి ప్రజా ఆశీర్వాద యాత్రలో ఆయన పాల్గొన్నారు.

గడపగడపకూ బీఆర్‌ఎస్ ప్రచారం

రామగుండం: కార్పొరేషన్ 21వ డివిజన్ పరిధిలోని రామగుండంలో ఉన్న 32వ బూత్ పరిధిలో ఇంటింటికీ బీఆర్‌ఎస్ పేరుతో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్పొరేటర్ సతీశ్‌కుమార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో పేదలకు అన్యాయం


ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న రాజ్‌ఠాకూర్

గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ/పాలకుర్తి/రామగుండం: కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో పేదప్రజలకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎస్ రాజ్‌ఠాగూర్ ఆరోపించారు. సోమవారం ఆయన నగరంలో ప్రచారం చేశారు. ఎన్నికల్లో చేతిగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆర్జీ–1 ఏరియాలోని ఎస్‌అండ్‌పీసీ సిబ్బందిని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్‌ఠాకూర్ సోమవారం కలిశారు. ఆర్జీ–1 ఏరియా టీబీజీకేఎస్ నుంచి భారీగా కాంగ్రెస్‌లో చేరారు. అంతర్గాం మండలానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్ కాలనీ ఐదు డివిజన్లకు సంబంధించిన 50 మంది మహిళలు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుకోసం కృషి చేస్తామని ఏఐటీయూసీ సంఘం కేంద్ర కమిటీ కార్యదర్శి కె.స్వామి అన్నారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

ఆశీర్వదిస్తే ఆదర్శంగా తీర్చిదిద్దుతా


గ్రామస్తులతో మాట్లాడుతున్న లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: ఓటేసి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మారం మండలంలోని కొత్తపల్లి బొమ్మారెడ్డిపల్లి, ఎర్రగుంటపల్లి, చామనపల్లి, న్యూచామనపల్లి, కొత్తూరు గ్రామాల్లో సోమవారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ కొడారి అంజన్న, నాయకులు పాల్గొన్నారు.

కుటుంబ పాలనపై ప్రజలు విసిగిపోయారు

ధర్మారం: కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వందరోజుల్లోనే అమలు చేసిందని కర్ణాటక ఎమ్మెల్సీ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగరాజ్‌యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మారం మండల కేంద్రానికి సోమవారం చేరుకున్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆరు అబద్ధపు పథకాలతో వస్తున్నారు

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు


మంథని: ఓటు అభ్యర్థిస్తున్న పుట్ట మధు


మల్హర్: మల్లారంలో బీసీ నాయకుల ప్రచారం

మంథని: అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు ఆరు అబద్ధాలతో ముందుకు వస్తున్నారని, మన ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీధర్‌బాబు ఐదేళ్లలో ఏం చేశాడో ఆలోచన చేయాలని బీఆర్‌ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మంథని మండలం ఖాన్‌సాయిపేట, గోపాల్‌పూర్, చిన్న ఓదాల, గద్దలపల్లి, బిట్టుపల్లి, నగరంపల్లి, అక్కేపల్లి, మల్లేపల్లి గ్రామాల్లో ఆయన ప్రచారం చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు.

మధు గెలుపుతోనే మంథని బాగు

తన తల్లి పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా అనేక మందికి అండగా నిలిచిన పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ కోరారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ఆరోవార్డు, రజక, నాయిబ్రహ్మణ, ఉస్మాన్‌పూర్, విశ్వబ్రహ్మణవీధి, భగత్‌నగర్‌తో పాటు ఇతర వార్డుల్లో పుట్ట మధుకర్‌ను ఆశీర్వదించాలని కోరారు.

పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపించాలి

మంథని/మల్హర్: మంథని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపించాలని బీసీ సంఘం నాయకులు కోరారు. మండలంలోని మల్లారంలో బీసీ సంఘం నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య, బీసీ నాయకులు పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారం రావాలి..

మహదేవపూర్: బీసీలకు రాజ్యాధికారం రావాలని రాష్ట్ర బహుజన సేన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు వాసు కె.యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా పెద్దపల్లి అధ్యక్షుడు శంకర్, నియోజకవర్గ బాధ్యులు సమ్మయ్య పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన


కేంద్రాన్ని పరిశీలిస్తున్న జనరల్ అబ్జర్వర్ రాజేశ్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రాజేశ్‌సింగ్ రాణా సోమవారం పరిశీలించారు. నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ఎన్నికల కేంద్రాలను గుర్తించి వందశాతం ఓట్లు పోలయ్యేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల కేంద్రంలో ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. దివ్యాంగుల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడారు. ఎన్టీపీసీ ఎస్సై బి.జీవన్, పాఠశాల హెచ్‌ఎం రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలిస్తే సంక్షేమ పథకాలు ఖతం

- మంత్రి కొప్పుల ఈశ్వర్


నేరెళ్లలో ప్రజా ఆశీర్వాద యాత్రలో మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి: కాంగ్రెస్ పార్టీ గెలిస్తే బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆపేస్తారని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ప్రజాఆశీర్వాదయాత్రలో భాగంగా మండలంలోని నేరెళ్ళ,గోవిందుపల్లె,తుమ్మెనాల,నాగారం గ్రామాల్లో సోమవారం ఆయన ప్రచారం చేశారు. ఐదేళ్లుగా నేరెళ్ల–గోవిందుపల్లె గ్రామపంచాయతీల హద్దులు చూపించడం లేదని, దళితబంధు అనర్హులకు ఇచ్చారని స్థానికులు మంత్రిని నిలదీశారు.కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి,ఎంపీపీ చిట్టిబాబు,జెడ్పీటీసీ అరుణ, ఏఎంసీ చైర్మన్ రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

వెల్గటూర్: సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఆదరించాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని శాఖాపూర్, కప్పారావుపేట, వెంకటాపూర్, స్తంభంపల్లి గ్రామాల్లో సోమవారం ప్రజా ఆశీర్వాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం లోకి రావడానికి మోసపూరిత హామీలిస్తున్నారని, ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మరన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి ఆదరించాలని మంత్రి కోరారు. సర్పంచులు, ఎంపీటీసీలు,నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గోశాలలో హోమం


హోమం నిర్వహిస్తున్న నిర్వాహకులు

సుల్తానాబాద్: పట్టణంలోని యాదవనగర్‌లో ఉన్న శ్రీధర్మశాస్త గోశాల ఫౌండేషన్ వార్షికోత్సవంలో భాగంగా ముగింపు ఉత్సవాలు నిర్వహించారు. పెరిగిద్ద హనుమంతు ఆలయంలో హోమం నిర్వహించారు. గోమాత సకల దేవతలకు నిలయంగా ఉంటుందని, గోమాతను ఆదరించాలని పూజారి ఉప్పర మల్యాల లక్ష్మణ శర్మ అన్నారు. అఖండ దీపారాధన, నవగ్రహ పూజ, పలు రకాల పూజలు నిర్వహించిన అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక


ధ్రువీకరణపత్రం అందిస్తున్న హెచ్‌ఎం

రామగుండం: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్–14 ఫుట్‌బాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అంతర్గాం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న కంద తరుణ్‌కుమార్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు తరుణ్‌కుమార్‌కు రాష్ట్రస్థాయికి ఎంపికైన ధృవీకరణపత్రాన్ని హెచ్‌ఎం ఏకాంబరం అందజేశారు. పీఈటీ ఎస్.సోమశేఖర్, సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు గణపతి తదితరులు విద్యార్థిని అభినందించారు.

తపాలాశాఖ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీనాథ్‌రెడ్డి

గోదావరిఖనిటౌన్: తపాలాశాఖ గోదావరిఖని సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.శ్రీనాథ్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకముందు ఇక్కడ పనిచేసిన ఎం.శ్రీనివాస్ బదిలీపై కరీంనగర్‌కు వెళ్లారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న శ్రీనాథ్‌రెడ్డిని పోస్ట్‌మాస్టర్ వేణు, మెయిల్ ఓవర్సీస్ సతీశ్, పోచయ్య పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

ఆలయాల్లో కార్తీక దీపోత్సవం


రామగుండం: దీపోత్సవంలో భక్తులు


జ్యోతినగర్: పూజలో మహిళలు


ఫర్టిలైజర్‌సిటీ: రాజరాజేశ్వర స్వామి ఆలయంలో


సుల్తానాబాద్: పారాయణం చేస్తున్న భక్తులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని రాయదండి గ్రామంలో స్వయంభూగా వెలిసిన శ్రీచిలుకల రామేశ్వరాలయంలో కార్తీక మాసం తొలి సోమవారం కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపారాధన చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ తోకల కుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కార్తీక 'ఉసిరి పూజలు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలో బిల్ల శ్రీదేవి నివాసంలో ఉసిరి చెట్టు ఆవరణలో సోమవారం మహిళలు పూజలు చేశారు. సత్యనారాయణ పూజలు చేసి, సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, మేడి సుభద్ర, శ్రీలత, రమాదేవి, మంజుల, సుజాత, వనిత, విజయ, రమ, ఆనంద పాల్గొన్నారు.

14వ డివిజన్‌లో..

ఫెర్టిలైజర్‌సిటీ: కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఫర్టిలైజర్ సిటీ టౌన్‌షిప్‌లోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం, గౌతమినగర్ అభయాంజనేయ స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ అర్చకులు కర్నె అశోక్ శర్మ పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.

శివ పంచాక్షరి పారాయణం

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శివాలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. సోమవారం కార్తీక దీపంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి వస్త్రం అందజేశారు. తెల్లవారుజామున శివ పంచాక్షరి పారాయణాన్ని భక్తులు పట్టించారు. హాజరైన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలను పూజారులు రమేశ్, మహేశ్ అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో నిత్య అన్నదానం ప్రారంభం



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఫర్టిలైజర్‌సిటీ టౌన్‌షిప్‌లోని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం నిత్య అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఆలయ కమిటీ, భక్తుల విరాళాలతో 2023 డిసెంబర్ 31 వరకు ఆలయంలో నిత్య అన్నదానం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయానికి విరాళాలు ఇచ్చే భక్తులు ఆలయ అర్చకులను, ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు.

రోడ్డు మధ్యలో విద్యుత్ కేబుల్ బాక్స్



జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి రోడ్‌లోని సెంట్రల్ లైటింగ్ విద్యుత్ స్తంభానికి ఉండాల్సిన విద్యుత్ కేబుల్ బాక్స్ చిన్న పైపునకు ప్రమాదకరంగా వేలాడుతోంది. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసిన క్రమంలో విద్యుత్ లైట్ స్తంభానికి కేబుల్ వేసే పైప్‌కు బాక్స్‌లు బిగించారు. ఇటీవల కొన్ని విద్యుత్ స్తంభాలు విరిగి కేబుల్ పైప్‌కు మాత్రం బాక్స్ వేలాడుతోంది. రాత్రి సమయంలో సెంట్రల్ లైటింగ్ ఆన్ చేసిన సమయంలో విద్యుత్ బాక్స్‌లోకి వచ్చి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నెట్‌బాల్ పోటీలకు ట్రినిటి విద్యార్థి ఎంపిక

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి కళాశాల విద్యార్థి హర్షిత జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపాల్ రమణారెడ్డి తెలిపారు. గజ్వేల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ మేరకు హర్షితను ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, ఎంవీఎస్ రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

మంథని: మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిత్య జీవితంలో పుస్తక పఠనం అనేది ఒక అలవాటుగా చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ పరిశయ్య అన్నారు. గ్రంథాలయ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లైబ్రరీయన్ డాక్టర్ భారత్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ కృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్.లక్ష్మీనారాయణ, అధ్యాపకులు సతీశ్, అమర్నాథ్, ముకుందం, మానస, రజిత, గ్రంథాలయ ఆఫీసు సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి


సుల్తానాబాద్: ర్యాలీ ప్రారంభిస్తున్న తహసీల్దార్


ఓదెల: మాట్లాడుతున్న ఎస్సై నూతి శ్రీధర్

సుల్తానాబాద్: ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ కోరారు. సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో రెవెన్యూ, మున్సిపల్, ఎంపీడీవో అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వయోజనులతో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించి ఓటుహక్కును అందరూ వినియోగించుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ దేశంలో ఓటు హక్కు ద్వారానే రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించే వారిని ఎన్నుకునే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటును వేయాలని సూచించారు. మండలంలోని పలు ప్రభుత్వ ,ప్రైవేటు కళాశాలల విద్యార్థులు పాల్గొని ర్యాలీ చేపట్టారు. ఎంపీడీవో శశికళ, ఎంపీవో ఫయాజ్ అలీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు, ఎస్సై మాధవి, ,శ్రీవాణి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ పాల్గొన్నారు.

రూపునారాయణపేటలో..

ఓదెల: ఓటుహక్కును ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని పొత్కపల్లి ఎస్సై నూతి శ్రీధర్ అన్నారు. పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రూపునారాయణపేటలో సోమవారం రాత్రి ఎస్సై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల నిబంధనలు వివరిస్తూ, వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం


నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1992–93లో పదో తరగతి చదివిన పొనగంటి వాసు ఇటీవల మృతి చెందాడు. కాగా మృతుని కుటుంబానికి వాసు పూర్వ విద్యార్థులు కలిసి సోమవారం రూ.41వేలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎడ్ల శ్రీదేవి, శంకుతల, తాటిపెల్లి శ్రీనివాస్, బత్తిని రాధాకృష్ణ, సత్యారాం, దాసరి చంద్రయ్య, రాసకొండ శ్రీనివాస్, గంట శ్రీనివాస్, మల్లయ్య, తిరుపతిరెడ్డి, షేక్‌గౌస్ ఉన్నారు.